## జిజ్ఞాస రాష్ట్ర స్థాయి సమన్వయకర్తగా డాక్టర్ చింతల రాకేశ్ భవాని



హయత్‌నగర్, మార్చి 25: కళాశాల విద్యాశాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విద్యార్థి స్టడీ ప్రాజెక్టుల పోటీలు ''జిజ్ఞాస 2023-24'' సంవత్సరానికి రాష్ట్ర స్థాయి సమన్వయకర్తగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, కోవిడ్ రంగారెడ్డి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పరిశోధనను ప్రోత్సహించడం జిజ్ఞాస లక్ష్యమన్నారు. రాష్ట్ర స్థాయి సమన్వయ కర్తగా తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తనకు అవకాశం కల్పించిన కళాశాల విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో డాక్టర్ రాకేశ్ భవాని జిజ్ఞాస రాష్ట్ర స్థాయి సమన్వయకర్తగా పనిచేసి కళాశాల విద్యాశాఖ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు.

## బాలుడు అదృశ్యం..



సమవజ్ అన్సారీ(15)

పహాడిషరీఫ్, మార్చి 25: బాలుడు అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ టి.భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ మండలం శాహీన్ నగర్‌లోని షాజహాన్ కాలనీకి చెందిన మహ్మద్ ఫక్రుద్దీన్ కుమారుడు మహ్మద్ సమవజ్ అన్సారీ(15) ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో బాలాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హైందవ ధర్మాన్ని కాపాడుకోవాలి



సనాతన వేదాంత జ్ఞాన సభలో మాట్లాడుతున్న పీఠాధిపతి పరమ పూజ్య పరిపూర్ణానందగిరి స్వామిజీ

## వైభవంగా వేదాంత జ్ఞాన సభలు

- మూడు రోజుల పాటు కొనసాగనున్న కార్యక్రమాలు
- మనిషిలో ఉన్న దుర్గుణాలను రూపు మాపి.. సన్మార్గంలో నడిపేదే సనాతన ధర్మం
- పీఠాధిపతి పరమ పూజ్య శ్రీ పరిపూర్ణానందగిరి స్వామిజీ



మాజీ డీజీపీ కె.అరవింద్ కుమార్‌ను సన్మానిస్తున్న హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్త, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్త, మీడియా కన్వీనర్ వెంకటేశ్ గుప్త

బడంగ్‌పేట, మార్చి 25: మానవుడు మంచి మార్గంలో నడవాలని పీఠాధిపతి పరమ పూజ్య పరిపూర్ణానందగిరి స్వామిజీ అన్నారు. బాలాపూర్ ఆర్‌సీఐ రోడ్డులోని సామల పాపిరెడ్డి గార్డెన్‌లో 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలను సోమవారం స్వామీజీలు ప్రారంభించారు. దేవి ఉపవాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ నేతృత్వంలో నవగ్రహ యజ్ఞం ప్రారంభించారు. అనంతరం శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. మాజీ డీజీపీ కె.అరవింద్ కుమార్‌ను హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్త, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్త, మీడియా కన్వీనర్ వెంకటేశ్ గుప్త సన్మానించారు. హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ, మళయాల స్వాముల భక్త బృందం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీలు ప్రసంగిస్తూ హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. సనాతనం అంటే పరబ్రహ్మ అన్నారు. మంచి మార్గంలో నడుకున్నప్పుడే మంచి జరుగుతుందని స్వామీజీలు పేర్కొన్నారు. ప్రతి మనిషిలో పరమాత్ముడు ఉంటాడన్నారు. మనిషిలోని దుర్గునాలను రూపు మాపి మంచి మార్గంలో నడిపించాలన్నదే సనాతన ధర్మం అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి స్వామీజీలు, పీఠాధిపతులు, హాజరై సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ దయాకర్ గుప్త, ఆనంద్ గుప్త, శివకుమార్, ప్రకాశ్ గుప్త, సత్యం గుప్త, శ్రీరాం గుప్త, నార్ల శ్రీనివాస్ గుప్త, తెరటి పల్లి శ్రీనివాస్ గుప్త, స్వామీజీలు, పీఠాధిపతులు పాల్గొన్నారు.



హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు



వీఎం హోం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఏపీఐఏ కాలనీలో స్థానికులతో కలిసి హోలీ ఆడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మడిగాల విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు



ముదిరాజ్ కాలనీలో హోలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు



హోలీ ఆడుతున్న చిన్నారి



సరూర్‌నగర్‌లో హోలీ ఆడుతున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్

# హోలీ.. చమ్మకేళీ

## రంగులు చల్లుకుంటూ.. నృత్యాలు చేస్తూ ఆనందోత్సహాలు

నగరంలో రంగుల పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కుల, మత బేధాలు లేకుండా కుటుంబ సమేతంగా తీరొక్క రంగులతో.. ఆనందోత్సహాల నడుమ సోమవారం హోలీ పండుగ జరుపుకొన్నారు. ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఆదివారం అర్ధరాత్రి కాముడి దహనం కార్యక్రమాలను నిర్వహించి, సోమవారం ఉదయం నుంచి రంగులతో హోలీ జరుపుకొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ రహదారులపై సందడి చేశారు. పలు చోట్ల మార్వాడీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- ఎల్బీ నగర్/మహేశ్వరం/మలక్‌పేట జోన్‌బృందం, మార్చి 25



వనస్థలిపురంలో చిన్నారులు



సైదాబాద్ రెడ్డిబస్తీలో.. బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, సుభాష్‌చందర్జీ, కొత్తకాపు రవీందర్ రెడ్డి, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, వినోద్ తదితరులు



వాసవి కాలనీలో.. సామాజిక సేవా వేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తదితరులు



కందుకూరులో కాముని దహనం చేస్తున్న ప్రజలు



సాహెబ్‌నగర్‌లో కాముడి దహనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



మీర్‌పేట లెనిన్ నగర్‌లో హోలీ ఆడుతున్న మహిళలు



వనస్థలిపురం గుంటి జంగయ్య కాలనీలో.. మహిళలు, చిన్నారులు



కందుకూరులో నవతరం యూత్ ఆధ్వర్యంలో యువకులు



గణేశ్‌నగర్ ఫేజ్-2 అసోసియేషన్ ప్రతినిధులు



ఎస్‌బీఐ కాలనీ పార్కు వద్ద.. బొక్క గోవర్ధన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దండెం రాజశేఖర్‌రెడ్డి, గువ్వల రాములు, వినోద్‌కుమార్, కాలనీవాసులు



కర్మన్‌ఘాట్ అంజిరెడ్డి కాలనీ, సాయిరామ్‌నగర్ మ్మడి పార్కులో..



హయత్‌నగర్‌లో..



కర్మన్‌ఘాట్‌లో..



కొత్తగూడలో..



సైదాబాద్ పూసలబస్తీలో హోలీ సంబురాల్లో పాల్గొన్న నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ తదితరులు



మాదన్నపేటలో..